గ్రూప్-2 ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఖాళీగా ఉన్న 783 గ్రూప్ 2 పోస్టులకు 2024 డిసెంబర్ 15, 16 తేదీలలో రాత పరీక్ష నిర్వహించారు. గ్రూప్ 2 అభ్యర్థుల మార్కులను, జనరల్ ర్యాంకు జాబితాను జనరల్ ర్యాంకింగ్స్ సైతం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ఏడాది డిసెంబర్ నెలలో పరీక్ష నిర్వహించి మార్చి 11న మార్కుల వివరాలు, జనరల్

టీజీపీఎస్సీ మార్చి నెలలో ప్రకటించింది. గ్రూప్ 2 పరీక్షకు హాజరైన అభ్యర్థులు ఫలితాలు చెక్ చేసుకుని సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారు. అంతా పరిశీలించాక మెరిట్ ప్రకారం రిజర్వేషన్ల ఆధారంగా ఆయా పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది టీజీపీఎస్సీ.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఒకసారి గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేశారు. తరువాత మరోసారి గ్రూప్ 2 నిర్వహించినా పేపర్ల లీకులతో పలు ఎగ్జామ్స్ తో పాటు ఈ పరీక్షల ఫలితాలు రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీలో ప్రక్షాళన చేసింది. ఇటీవల గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల తరువాత ర్యాంకింగ్స్ విడుదల చేసి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది. గ్రూప్ 2 పరీక్ష ద్వారా మున్సిపల్ కమిషనర్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఏసీటీవో, తహసిల్దార్, ప్రొహిబిషన్ %ఉ% ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

సాధారణ స్థితికి మూసీ నది ప్రవాహం

మొదటిపేజీ తరువాయి..

అధికారులు పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. మూసారాంబాగ్ వద్ద సైతం ఇదే పరిస్థితి ఉండగా పెద్ద ఎత్తున మరమ్మతులు చేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పర్యటించారు. శానిటేషన్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఉప్పల్ భగాయత్ సమీపంలో మూసీ ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టింది. వాటర్ ప్రెజర్‌తో క్లీనింగ్ చేయిస్తూ దోమలు, అంటువ్యాధుల నివారణకు శానిటేషన్ చేశారు. ఇంకా కొన్ని ప్రాంతాలు మురికిలోనే ఉన్నాయి. శనివారం) మూసీ వరదలో చిక్కుకున్న ఎంజీబీఎస్ తేరుకుంది. బస్టాండ్ ఆవరణలో పేరుకుపోయిన బురదను పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. త్వరితగతిన సహాయ చర్యలు చేపట్టి తిరిగి ఆర్టీసీ బస్సు సేవలను అధికారులు ప్రారంభించారు. ప్రయాణికులు ఎవరూ ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. బస్టాండ్‌లో వరద కారణంగా శనివారం ఊర్లకు వెళ్లలేకపోయినా ప్రయాణికులు, తాజా సర్వీసులు ప్రారంభం తాకుతూ వరద ప్రవహించింది. వంతెనపై స్లాబ్ వేసేందుకు ఏర్పాటు చేసిన ఇనుప సెంట్రింగ్ భారీ శబ్దాలతో కొట్టుకుపోయింది. ఇప్పుడు కాస్త మూసీ నదిలో వరద తగ్గుముఖం పట్టడంతో జనాభాలు ఒక్కొక్కరు సొంతిళ్లకు వెళుతున్నారు. ఎంజీబీఎస్ నుంచి బస్సు సర్వీసులు ప్రారంభమయ్యాయి. శనివారం కురిసిన వర్షానికి ఎంజీబీఎస్‌లో పేరుకుపోయిన బురదను ఈ ఉదయం నుంచి సిబ్బంది తొలగించారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. బస్టాండ్‌లో వరద కారణంగా శనివారం ఊర్లకు వెళ్లలేకపోయిన ప్రయాణికులు, తాజాగా సర్వీసులు ప్రారంభం కావడంతో ఇప్పుడు బయలు దేరుతున్నారు. ప్రస్తుతం బస్టాండ్ ప్రయాణికులతో కళకళలాడుతోంది.ఇక్కడికి వచ్చే మార్గంలోని శివాజీ బ్రిడ్జి, ఎంజీబీఎస్‌లోని ప్లాట్‌ఫాం 56, 58, 60 వద్ద బురద భారీగా పేరుకుపోయింది. దీన్ని తొలగించేందుకు ఆర్టీసీ సిబ్బంది శ్రమిస్తున్నారు. బురద శుభ్రం చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి ఇక్కడికి బస్సులను అనుమతించే అవకాశముంది.

కావడంతో ప్రయాణికులు సొంతూళ్లకు బయలుదేరి వెళుతున్నారు. దసరా పండక్కి ఊరెళ్లే ప్రయాణికులతో ఎంజీబీఎస్ కళకళలాడుతోంది. శనివారం కురిసిన వర్షానికి మూసీ నదికి ఒకేసారి 35 వేల క్యూసెక్కుల వరద రావడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. భారీ వరద ముంచెత్తడంతో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అంతా బిక్కుబిక్కుమన్నారు. ఉస్మాన్ సాగర్ 12, హిమాయత్‌సాగర్ 9 గేట్లను ఎత్తి 35 వేల క్యూసెక్కులకు పైగా నీరు మూసీ నదిలోకి వరద నీటిని విడుదల చేశారు. దీంతో ఒకేసారి అంత పెద్ద మొత్తంలో నదిలోకి ప్రవాహం పోటెత్తడంతో పరివాహక ప్రాంతాల్లోని రోడ్లు, వంతెనలు, కాలనీలు అన్నీ నీట మునిగాయి.ఈ ప్రభావం బాపూఘాట్ నుంచి మూసారాంబాగ్ వరకు తీవ్రంగా కనిపించింది. మూసానగర్, రసూల్‌పురా, వినాయక వీధి, శంకర్‌నగర్‌లలో వందల ఇళ్లు నీట మునిగి నానా ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోని 600 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనలపై వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వరద ప్రవహించే క్రమంలో మూసీ బ్రిడ్జిలను పలు ప్రాంతాల నుంచి జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని ఆర్టీసీ సిబ్బంది సూచిస్తున్నారు. ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ నుంచి జిల్లాలకు బస్సులు నడుస్తున్నాయి. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి కలిపి 4,847 క్యూసెక్కుల నీటిని మూసీలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. శుక్రవారం రాత్రి అత్యధికంగా జంట జలాశయాల నుంచి 36 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేశారు. జంట జలాశయాలకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గడంతో అవుట్ ఫ్లోను అధికారులు తగ్గించారు. ఉస్మాన్ సాగర్‌కు 1100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 884 క్యూసెక్కుల నీటిని మూసీకి విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్‌కు 4 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 3,963 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి విడుదలవుతున్న అవుట్ ఫ్లో తగ్గడంతో మూసీ పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్లలోకి బురద చేరడంతో శుభ్రం చేసుకుంటున్నారు.

నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క!

మొదటిపేజీ తరువాయి..

అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. కేటీఆర్ చేసిందన్నారు. అదే విధంగా ఆలమట్టి డామ్ వివాదంపై మాట్లాడుతూ.. ఆల్మట్టి డ్యామ్ ను

మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు అన్నివిధాలుగా ఉండగా ఉండేది బీఆర్ఎస్ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్ని నెరవేర్చకుంటా మోసం అడ్డుకునే దమ్ము రేవంత్ రెడ్డికు ఉందా?.. లేదంటే ఈ గులాబీ సైనికులందరం వెళ్లి అడ్డుకోవాలా?.. అంటూ సవాల్ విసిరారు. రాహుల్ గాంధీని కలిసి.. కర్నాటక సీఎంతో కూర్చుని మాట్లాడి.. పాలమూరు, రంగారెడ్డికి అన్యాయం జరక్కుండా ప్రాజెక్ట్ ఎత్తు పనుల్ని ఆపేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు కొడంగల్ నుంచి వచ్చిన వారు కొంత మంది రేవంత్ ను విమర్శిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క అంటున్నారని అన్నారు.మరోవైపు అచ్చంపేటలో ఎవరో పార్టీ నుండి వెళ్లారని బాధ పడాల్సిన అవసరం లేదని, అంతకంటే మంచి నాయకుడిని కేసీఆర్ నిలబెడుతారని ఆ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూడా కోరారు. అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరవేసేలా కార్యకర్తలంత కలిసి రావాలన్నారు. అచ్చం పేట సభకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా పొటెత్తారు.

కొత్త డిపోలు, బస్ స్టేషన్ల పునరుద్ధరణ

తెలంగాణ ప్రభుత్వం రోడ్డు ప్రయాణ సౌకర్యాలపై ఫోకస్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కోసం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ కొత్త డిపో నిర్మాణం, బస్ స్టేషన్ అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, బస్ స్టేషన్ల ఆధునీకరణ కోసం రూ.108.02 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు ఇచ్చింది. 1. మద్దుల్ బస్ స్టేషన్ 2. నాగర్ కర్నూల్ బస్ డిపో 3. మహబూబ్ నగర్ బస్ స్టేషన్ 4. రెగొండ బస్ స్టేషన్ 5. వేములవాడ బస్ స్టేషన్ 6. గంగాధర బస్ స్టేషన్ 7. నిజామాబాద్ బస్ స్టేషన్ 8. ఘన్‌పూర్ బస్ స్టేషన్ 9. పాల్వంచ బస్ స్టేషన్ 10. మునుగోడు బస్ స్టేషన్ 11. చండూర్ బస్ స్టేషన్ 12. చౌటుప్పల్ బస్ స్టేషన్ 13. ఐజా బస్ స్టేషన్ 14. వనపర్తి బస్ స్టేషన్ 15. పెబ్బేర్ బస్ స్టేషన్ 16. కొల్లాపూర్ బస్ స్టేషన్ 17. పెంట్లవెల్లి బస్ స్టేషన్ 18. దమ్మపేట బస్ స్టేషన్ 19 మండలపల్లి బస్ స్టేషన్ 20. అశ్వరావుపేట బస్ డిపో 21. హుస్నాబాద్ బస్ డిపో 22. కథలాపూర్ బస్ స్టేషన్ 23. గోదావరిఖని బస్ స్టేషన్ 24. గూడూరు బస్ స్టేషన్ 25. మర్రిగూడ బస్ స్టేషన్ 26. నెక్కొండ బస్ స్టేషన్ 27. నర్సంపేట బస్ స్టేషన్ 28. వలిగొండ బస్ స్టేషన్ 29. నర్సంపేట బస్ స్టేషన్ (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్) 30. నెక్కొండ బస్ స్టేషన్ (షాపింగ్ కాంప్లెక్స్) పైన పేర్కొన్న బస్ స్టేషన్ల మంజూరు దృష్ట్యా, ఆమోదం పొందిన పనుల అమలుకు అవసరమైన అన్ని చర్యలను ప్రారంభించాలని సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. గత 10 సంవత్సరాలు ఆర్టీసీ నిర్వీర్యం అయి ఇబ్బందుల నుండి మహా లక్ష్మీ పథకం ద్వారా నూతన బస్సుల కొనుగోలు, కొత్త బస్సు డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ ల అభివృద్ధితో పాటు తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి సారించిందని పొన్నం ప్రభాకర్ అన్నారు.

అక్టోబర్ 16న కర్నూలులో రోడ్ షో

హాజరుకానున్న మోదీ సహా కూటమి ముఖ్యనేతలు
పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

ప్రధాని మోదీ అక్టోబర్ 16న ఏపీ పర్యటనకు రానున్నారు. కర్నూలు-నంద్యాల జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు అలాగే %+ూ% సంస్కరణల ర్యాలీ, శ్రీశైలం మల్లన్న దర్శనంతో పాటు కూటమి నేతలతో రోడ్ షో నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో కలిసి ప్రధాని మోదీ పాల్గొనే కార్యక్రమాలు ఖరారరయ్యాయి. ప్రధాని మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేష్ శనివారం శాసనమండలి లాబీలో సహచర మంత్రులు, ఎమ్మెల్సీలకు వివరించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఈ సమావేశంలో లోకేష్, "ప్రధాని మోదీ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి మైలురాయి. %+ూ% సంస్కరణలు, అభివృద్ధి ప్రాజెక్టులు ప్రజలకు ప్రయోజనం చేకూర్చనున్నాయి" అని చెప్పారు. పూర్తి షెడ్యూల్ త్వరలో విడుదల అవుతుందని ఆయన తెలిపారు.పర్యటనలో ముఖ్య ఆకర్షణ కర్నూలులో జరిగే %+ూ% సంస్కరణలపై భారీ ర్యాలీ ఉంటుంది. ఇటీవల సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చిన 'నెక్స్ట్ జెన్ %+ూ%' సంస్కరణలను ప్రధాని మోదీ ప్రజల ముందుంచనున్నారు. ఈ సంస్కరణలు పన్నుల భారాన్ని తగ్గించి, పేదలు, మధ్యతరగతులకు 'సేవింగ్స్ ఫెస్టివల్'గా మారాయని మోదీ జాతికి ఉద్దేశించిన ప్రసంగంలో చెప్పారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లపై %+ూ% 5%కి తగ్గింపు , చిన్న కార్లపై 28% నుంచి 18%కి, మరిన్ని వస్తువులపై పన్ను తగ్గింపులు.. వంటి వాటితో ఇప్పటికే కొనుగోళలు పెరిగాయి. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొంటారు. %దీణూ% కూటమి ఐక్యతను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

తొక్కిసలాట మృతుల కుటుంబాలకు 20 లక్షలు

మొదటిపేజీ తరువాయి..

నష్టపరిహారం ప్రకటించారు. ఆదివారం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. నిన్న కరూర్‌లో జరిగిన సంఘటనను తలుచుకుని నా మనస్సు, మెదడు ఎంతో క్షోభిస్తున్నాయి. ఈ విషాదకర పరిస్థితిలో, నేను నా బంధువులను కోల్పోయిన బాధను మీకు ఎలా వివరించాలో అర్థం కావడం లేదు. నేను కలిసిన మీ అందరి ముఖాలు నా మదిలో మెదులుతున్నాయి. ప్రేమను, అభిమానాన్ని చూపించిన నావారి ప్రాణాలను కోల్పోవడం ఎంతగానో బాధిస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, మనకు ప్రియమైన వారిని కోల్పోయిన వారితో ఈ దుఃఖాన్ని పంచుకుంటున్నాను అని విజయ్ రాసుకొచ్చారు.టీవీకే చీఫ్ విజయ్ మాట్లాడుతూ.. తొక్కిసలాటలో చనిపోయిన వారిని మనం తిరిగి తీసుకురాలేం. ఇది మనం భర్తీ చేయలేని నష్టం అని అన్నారు. ఎవరు ఓదార్చినా, మన బంధువులు లేని లోటును పూడ్చలేం. వారు లేని బాధను భరించలేము. అయినప్పటికీ, మీ కుటుంబ సభ్యుడిగా, తమ బంధువులను కోల్పోయిన వారందరికీ ఒక్కో కుటుంబానికి 20 లక్షల రూపాయలు నా వంతుగా ఇస్తానని ప్రకటించారు. కరూర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన వారికి, చికిత్స పొందుతున్న వారికి ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు ఇస్తానని విజయ్ ప్రకటించారు. మీకు జరిగిన నష్టంతో పోలిస్తే ఇది పెద్ద మొత్తం కాదు. అయితే, ఈ సమయంలో మీ కుటుంబ సభ్యుడిగా, మీ బంధువుగా అండగా నిలబడటం నా కర్తవ్యం. గాయపడి చికిత్స పొందుతున్న బంధువులు త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని విజయ్ అన్నారు. చికిత్స పొందుతున్న మా బంధువులందరికీ తమిళగ వెట్రి కజగం అన్ని విధాలా సహాయం చేస్తుందని మీకు హామీ ఇస్తున్నాను. భగవంతుని దయతో, మేం ప్రతిదీ సరిదిద్దడానికి ప్రయత్నిస్తాము అన్నారు. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన రాజకీయ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటతో మరణించిన వారి కుటుంబాలకు కేంద్రం పరిహారం ప్రకటించింది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి మృతుల కుటుంబానిక రూ. 2 లక్షల పరిహారం, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు.

Godrej Finance Limited
Godrej | FINANCE A Godrej Capital Company

బహిరంగ ప్రకటన

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - స్కేల్ బేస్డ్ రెగ్యులేషన్) డైరెక్షన్స్, 2023 లోని మాస్టర్ డైరెక్షన్ పేరా 43 ప్రకారం 'గోద్రేజ్ ఫైనాన్స్ లిమిటెడ్' నుండి బహిరంగ ప్రకటన.

గోద్రేజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("కంపెనీ" లేదా "జీఎఫ్ఎల్") కంపెనీస్ యాక్ట్, 1956 ప్రకారం స్థాపించబడిన ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ (కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నంబర్: U67120MH1992PLC065457)గా ఉంది మరియు భారతీయ రిజర్వ్ బ్యాంక్ వద్ద (COR. No: 13.00368) నాన్-డిపాజిట్ టేకింగ్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ("NBFC")గా నమోదు చేయబడింది GFL తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని గోద్రేజ్ వన్, పిరోజ్‌షానగర్, ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, విక్రోలీ (E), ముంబై - 400079, మహారాష్ట్రలో కలిగి ఉంది.

ఈ నోటీసు తేదీ నుండి 3 నెలల వరకు నిర్వహణాపరమైన కారణాల వల్ల, కంపెనీ తన బ్రాంచ్ ఆఫీస్‌ను ఇస్సాట్ బిజినెస్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్, #40-14-8/2, మౌలి టవర్స్ ఎదురుగా, జ్యోతి కన్వెన్షన్ సెంటర్ దగ్గర, బెంజ్ సర్కిల్, కృష్ణ జిల్లా, విజయవాడ - 520010, ఆంధ్రప్రదేశ్‌కు మారుస్తుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

అన్ని కస్టమర్ ప్రశ్నలను customercare@godrejcapital.comలో పరిష్కరించుకోవచ్చు.

ఈ విషయంలో ఏవైనా వివరణలు లేదా విచారణలను ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో చీఫ్ కంప్లైయన్స్ ఆఫీసర్ శ్రీ యోగేష్ జైన్ లేదా gfl.compliance@godrejfinance.com కు పంపవచ్చు.

SD/-
గోద్రేజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

స్థలం: ముంబై
తేదీ: 29-09-25

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
సంగారెడ్డి బ్రాంచ్ H.No 58, MIG 1 అంతస్తు, ఫేజ్ 2, సైట్ 1 పోతిరెడ్డిపల్లి, బైపాస్ రోడ్, సంగారెడ్డి, తెలంగాణ-502295 టెలిఫోన్ 08455-277550 / 7625079234
Email ID : sangareddy@canfinhomes.com CIN No. L85110KA1987PLC008699

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కోసం) [రూల్ 8(1)]

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, కింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి **60 రోజులలోపు** ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ ఈ క్రింది తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

క్ర. సం.	రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు	ఆస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి అమౌంట్	స్వాధీనం తేదీ
1	**శ్రీ ఈదర సురేష్ రెడ్డి తండ్రి ఈదర నర్సి రెడ్డి 2. శ్రీమతి ఈదర అనురాధ భర్త ఈదర సురేష్ రెడ్డి** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలోని శ్రీరామనగర్ కాలనీలో, బ్లాక్ నెం.25 కింద కవర్ చేయబడి సర్వే నెం. 21, 22, 29, నుండి 31 & 34 నుండి 40 వరకు ఉన్న బ్లాక్‌లో, ప్లాట్ నంబర్ 361, ప్లాట్ నెం.303, 'లక్షణ విహార్' యొక్క మూడవ అంతస్తు 603.చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (సాధారణ ప్రాంతంతో సహా) విభజించబడని వాటా 24.49 చదరపు గజాల విస్తీర్ణంతో, (802.చదరపు గజాలలో)	కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలోని శ్రీరామనగర్ కాలనీలో, బ్లాక్ నెం.25 కింద కవర్ చేయబడి సర్వే నెం. 21, 22, 29, నుండి 31 & 34 నుండి 40 వరకు ఉన్న బ్లాక్‌లో, ప్లాట్ నంబర్ 361, ప్లాట్ నెం.303, 'లక్షణ విహార్' యొక్క మూడవ అంతస్తు 603.చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (సాధారణ ప్రాంతంతో సహా) విభజించబడని వాటా 24.49 చదరపు గజాల విస్తీర్ణంతో, (802.చదరపు గజాలలో) యొక్క యావత్తు.	02-06-2025	₹ 24,78,430/- ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై మాత్రమే	23-09-2025
2	**శ్రీ భాగ్యరి యట్టయ్య తండ్రి భాగ్యరి నరసింహ లేట్ హామీదారు: 1. శ్రీ డప్పు నర్సింగరావు తండ్రి డప్పు దుర్గయ్య** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి, అల్వాల్ సర్కిల్, మల్కాజ్‌గిరి మండలం, GHMC, అల్వాల్ గ్రామం వెంకటపురం, వద్ద ఇంటి నం.22-12/10 కలిగిన నివాస గృహం, ప్లాట్ నం.10 భాగంలో, సర్వే నెం. 458 & 461లో, 81.25 చదరపు గజాల విస్తీర్ణం, (130.00 చదరపు గజాలలో) యొక్క యావత్తు	తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి, అల్వాల్ సర్కిల్, మల్కాజ్‌గిరి మండలం, GHMC, అల్వాల్ గ్రామం వెంకటపురం, వద్ద సర్వే నెం. 458 & 461లో, ప్లాట్ నం.10 భాగంలో, 81.25 చదరపు గజాల విస్తీర్ణం, (130.00 చదరపు గజాలలో) ఇంటి నం.22-12/10 కలిగిన నివాస గృహం యొక్క యావత్తు.	20-05-2025	₹ 14,33,216/- పద్నాలుగు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల పదహారు మాత్రమే	23-09-2025
3	**శ్రీ బిట్ల శ్రీనివాస రాజు తండ్రి లేట్ బి శంకరయ్య.** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఎర్రమంజిల్ బాలపుర మండలంలో ఉన్న 54.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నంబర్ 6-3-272 యొక్క యావత్తు.	తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఎర్రమంజిల్ బాలపుర మండలంలో ఉన్న 54.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నంబర్ 6-3-272 యొక్క యావత్తు.	21-05-2025	₹ 9,81,954/- తొమ్మిది లక్షల ఎనభై ఒక వేయి తొమ్మిది వందల యాభై నాలుగు మాత్రమే	23-09-2025
4	**శ్రీ సీర తవిటి నాయుడు తండ్రి సీర కాశి నాయుడు శ్రీమతి సీర పార్వతి నాయుడు భర్త సీర తవిటి నాయుడు** తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి, సదాశివపేట మండలం, సదాశివపేట మునిసిపల్ లిమిట్స్ సదాశివపేట సిద్ధాపూర్ కాలనీ, APHB కాలనీ పక్కన DTCP ఆమోదించబడిన లేఅవుట్, LP.No.53/2014, Sy no-454లో, రెసిడెన్షియల్ హౌస్ నెం-60 పార్ట్ మరియు 61 పార్ట్, వార్డ్ నెం-5, బ్లాక్ నెం.4లో, మొత్తం 122.22 చ.గజాలు, (ప్రతి ప్లాట్ నెం 61.11 చ.గజాలు) యొక్క యావత్తు.	తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి, సదాశివపేట మండలం, సదాశివపేట మునిసిపల్ లిమిట్స్ సదాశివపేట సిద్ధాపూర్ కాలనీ, APHB కాలనీ పక్కన DTCP ఆమోదించబడిన లేఅవుట్, LP.No.53/2014, Sy no-454లో, రెసిడెన్షియల్ హౌస్ నెం-60 పార్ట్ మరియు 61 పార్ట్, వార్డ్ నెం-5, బ్లాక్ నెం.4లో, మొత్తం 122.22 చ.గజాలు, (ప్రతి ప్లాట్ నెం 61.11 చ.గజాలు) యొక్క యావత్తు.	20-05-2025	₹ 23,97,727/- ముప్పై మూడు లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల ఇరవై ఏడు మాత్రమే	23-09-2025
5	**శ్రీ టి రామ స్వామి తండ్రి టి.పాపయ్య శ్రీమతి టి. లక్ష్మి భర్త టి రామ స్వామి** తెలంగాణ రాష్ట్రం- 500010, మేడ్చల్, మల్కాగిరి జిల్లా - GHMC అల్వాల్ సర్కిల్, దానకర్ నగర్, హరిజన బస్తీ పాత అల్వాల్ వద్ద H.no-1-6-81.	తెలంగాణ రాష్ట్రం- 500010, మేడ్చల్, మల్కాగిరి జిల్లా - GHMC అల్వాల్ సర్కిల్, దానకర్ నగర్, హరిజన బస్తీ పాత అల్వాల్ వద్ద H.no-1-6-81 యొక్క యావత్తు.	04-06-2025	₹ 37,65,910/- ముప్పై ఏడు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల పది మాత్రమే	23-09-2025
6	**మిస్. గున్నాల శాంతి W/O గున్నాల శాంతి శ్రీమతి గున్నాల యశోద భర్త గున్నాల రాములు** H.no-2-17/2, అసెస్‌మెంట్ నెం.875, చింతల్ చెరువు(ఎం) సంగారెడ్డి (డి) తెలంగాణ-502296	చింతల్ చెరువు(ఎం) సంగారెడ్డి (డి) తెలంగాణ-502296 వద్ద అసెస్‌మెంట్ నెం.875, కలిగిన H.no-2-17/2 యొక్క యావత్తు.	02-06-2025	₹ 27,04,742/- ఇరవై ఏడు లక్షల నాలుగు వేల ఏడు వందల నలభై రెండు మాత్రమే	23-09-2025

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జీకి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేది: 29-09-2025
ప్రదేశం: సంగారెడ్డి

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.